W W W.EPAPER.MAHADAILY.COM
మహా పత్రిక
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
12-08-2025



## కాశ్మీర్ లోయలో విషాదం

దేశ సరిహద్దు భద్రత కోసం అచంచల ధైర్యంతో విధులు నిర్వర్తిస్తున్న ఓ తెలుగు తేజం వీరమరణం పొందాడు. కాశ్మీర్ లోయ ప్రాంతంలో సోమవారం ఉదయం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో సూర్యతండా గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ బానోత్ అనిల్ (30) ప్రాణాలు కోల్పోయాడు.





ఎర్రుపాలెం, మహా

# ఎర్రుపాలెంలో మట్టి మాఫియా

## అనుమతులు లేని అక్రమ తోలకాలు

ఎర్రుపాలెంలో మట్టిమాఫియా చెలరేగుతోంది. ప్రకృతి సంపదను ధ్వంసం చేస్తూ మైనింగ్ అనుమతులు లేకుండా తమ ఇష్టానుసారంగా అడిగే వారే లేదన్నట్లుగా అక్రమంగా మట్టిని తరలిస్తూ లక్షల రూపాయలను మట్టి మాఫియా అక్రమంగా దోచుకుంటున్నారన్న ఫిర్యాదులున్నాయి. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని సంబంధిత శాఖ అధికారులు ముడుపుల ముసుగులో చూసి చూడనట్టు ఉదాసీనత కనబరుస్తూ మట్టి మాఫియాకు సహకరిస్తున్నారని రాజకీయపార్టీలు ఆరోపిస్తున్నాయి. అధిక లోడుతో రోడ్లు సర్వ నాశనం చేస్తున్న అక్రమ గ్రావెల్ ముఠాల ఆటలను అరికట్టే నాథుడే కరువైపోయారని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ రావు విమర్శించారు. ఎర్రుపాలెం మండల తహసిల్దార్ మన్నే ఉషా శారదకు గ్రావెల్ తోలకాలకు ఎవరికి ఎటువంటి అనుమతులు ఉన్నాయో కోరుతూ సమాచార హక్కు చట్టం ద్వారా పూర్తి సమాచారం వివరించాలని కోరారు.



సమాచార హక్కు చట్టం 2025 సెక్షన్ పరిధిలో 6 (1) 7(1) 6(3) 4(4) 2 జె (11) సెక్షన్ల ను అనుసరించి వాటి ప్రకారం పొందుపరిచిన ప్రతి విషయాన్ని ధ్రువీ కరించాలని కోరారు. దరఖాస్తు ద్వారా కోరిన వివరాలు ఎరుపాలెం మండలంలో రెవిన్యూ పరిధిలో కొండలు, క్వారీలు, మట్టిగుట్టలు ఏ గ్రామ పంచాయతీ పరిధిలో ఎన్ని ఉన్నాయో సమాచారం తెలపాలన్నారు. వాటిని ఉపయోగించుకోవటానికి ఏ గుట్టలకు ఎవరికి ఎంత పరిధిలో మైనింగ్ పరంగా అనుమతులు పొంది ఉన్నారో తెలపాలన్నారు. ప్రస్తుతానికి ప్రతిరోజు వందలాది వాహనాల ద్వారా అక్రమ చేస్తున్నారని, వాహనాలకు ఆర్టీవో శాఖ వారు ఇచ్చిన పరిమితకు మించి ఓవర్ లోడ్ తో మట్టిని తరలిస్తున్నారని వీటి ద్వారా ప్రభుత్వానికి గ్రామపంచాయతీలకి ఎంత ఆదాయం వచ్చిందో చెప్పాలన్నారు. ఎవరికైనా లీజు పర్మిషన్ ఉన్నట్లయితే గనులు, భూగర్భ,పర్యావరణ శాఖల నిబంధనలకు లోబడి ఎన్ని క్యూబిక్ మీటర్లు విస్తీర్ణంకు అనుమతి కలిగి ఉన్నారో చెప్పాలన్నారు.



## పాలస్తీనా సంఘీభావ ర్యాలీపై బీజేపీ ఆగ్రహం

పాలస్తీనా సంఘీభావం పేరుతో ఇటీవల ఖమ్మంలో నిర్వహించిన ర్యాలీపై బీజేపీ ఘాటుగా స్పందించింది. జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు నేతృత్వంలో భాజపా నేతలు సోమవారం జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు సమర్పించారు. ఈ ర్యాలీలో పాఠశాల విద్యార్థులను అనుమతి లేకుండా పాల్గొనిపించడం, జాతీయ జెండాతో పాటు విదేశీ జెండాలను ఊపించడం , మతపరమైన భావజాలాన్ని పిల్లల మదిలో నింపే ప్రయత్నం చేయడం దేశ హితానికి విరుద్ధమని, నిర్వాహకులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.



## సెలవులకు ఊరెళ్తున్నారా.. జాగ్రత్తలు పాటించండి

### జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

జిల్లాలో ఇండ్లకు తాళాలు వేసి దూర ప్రయాణాలు చేసేవారు తగు జాగ్రత్తలు పాటించాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రజలకు సూచించారు. వరుసగా సెలవులు రావడంతో చాలా మంది దూర ప్రయాణాలు చేస్తారు. ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారని, ఇంటిని వదిలి దూర ప్రయాణాలు చేసే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

# పాలేరు ప్రజలకు వరంలా సీఎంఆర్ఎఫ్ చెక్కులు



**ఖమ్మం రూరల్, మహా:** పేదల కష్టాలు తీర్చడమే ప్రజా ప్రతినిధి నిజమైన ధర్మమని నమ్మే తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆ స్ఫూర్తిని మరోసారి ఆచరణలో చూపించారు. ఖమ్మం క్యాంపు కార్యాలయంలో ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు సోమవారం చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "ప్రతి నెలా పాలేరు నియోజకవర్గానికి చెందిన 400 మందికి పైగా లబ్ధిదారులకు రూ. ఒక కోటి విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంత్రి పొంగులేటి చొరవతో వస్తున్నాయన్నారు. అందులో భాగంగా భాగంగా ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 94మంది లబ్ధిదారులకు సుమారు రూ. 31 లక్షల రూపాయల విలువ చేసే చెక్కులను అందజేయడం జరిగిందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు కృషితో ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి పథంలో వేగంగా దూసుకెళ్తోందని ఆయన అన్నారు. సీఎంఆర్ఎఫ్ సహాయం అందుకున్న లబ్ధిదారుల కళ్లల్లో ఆనందభాష్పాలు కమ్ముకున్నాయి. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న తమకు ప్రభుత్వం అండగా నిలిచిందని భావోద్వేగంతో తెలిపారు.

## వైరా టిజిఎస్‌డబ్ల్యూఆర్ఎస్‌లో వనమహోత్సవం



**వైరా, మహా:** పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఐటీసీ మిషన్ సునెహ్రా కల (ఎంఎస్‌కే), ఆర్వైడ్స్, సీఐఐ సంయుక్త ఆధ్వర్యంలో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ జూనియర్ కాలేజ్ (టిజిఎస్‌డబ్ల్యూఆర్ఎస్) వైరాలో వనమహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో 10 స్థానిక జాతుల 250 పైగా మొక్కలు నాటారు. జీవ వైవిధ్యం పెంపు, పచ్చదనం విస్తరణ ఈ కార్యక్రమ లక్ష్యాలుగా నిర్వాహకులు తెలిపారు. ఐటీసీ–ఎంఎస్‌కే ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ సాగర్ భారతీయ, శరత్, ఆదర్శ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఉయ్యూరి రామకృష్ణ, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ధనిశెట్టి సత్యనారాయణతో పాటు సిబ్బంది, విద్యార్థులు మొక్కలు నాటడంలో పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం కొత్త పెన్షన్లు మంజూరి చేయాలి

### సిపిఐ జిల్లా సమితి సభ్యులు గుండెపిన్ని వెంకటేశ్వర్లు డిమాండ్



**జూలూరుపాడు, ఆగస్టు 11, (మహా):** రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలని సిపిఐ జిల్లా సమితి సభ్యులు గుండెపిన్ని వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. రాష్ట ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ దరఖాస్తులు చేసుకొని, కార్యాలయాల్లో కొత్త పెన్షన్ల మంజూరు కోసం వేలాది మంది అర్హులైన వృద్ధులు వితంతువులు, వికలాంగులు దరఖాస్తులు చేసుకొని ఎదురుచూస్తున్నారని అన్నారు. అనేకమంది భర్తను కోల్పోయిన వితంతువులు ఏ ఆసరా లేక ఇబ్బందులు పడుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ మంజూరు చేస్తుందని ఆశతో ఎదురు చూస్తుంటే రెండేళ్లు కావస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పెన్షన్ గురించి మాట్లాడటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో పెన్షన్ పెంచుతామని ఇచ్చిన హామీ మేరకు ఆసరా పెన్షన్ దారులకు పెన్షన్ పెంచాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను నెరవేర్చక ఓటమి పొందారని వారిలా కాకుండా అర్హులైన నిరుపేదలకు తక్షణమే కాంగ్రెస్ పార్టీ కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని కోరారు.

# విద్యార్థులకు చదువుతో పాటు మంచి ఆరోగ్యం ముఖ్యం

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

### నులిపురుగుల నివారణ మాత్రల వలన ఎలాంటి ఆరోగ్య సమస్యలురావు

### కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు





**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** విద్యార్థుల విద్యా ప్రగతికి శారీరక, మానసిక ఆరోగ్యం కీలకమని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. అంతర్జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా, సోమవారం పాల్వంచ బొల్లారిగూడెం మైనారిటీ పాఠశాలలో నిర్వహించిన జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమమునకు స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావుతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పిల్లలు ఆరోగ్యవంతంగా ఉంటేనే చదువులో పూర్తి స్థాయి దృష్టి పెట్టగలరని, అందుకే నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం ప్రాధాన్యత వహిస్తోందని తెలిపారు. నులిపురుగులు శరీరంలో ఉండటం వలన పిల్లల్లో పోషకాహార లోపం, రక్తహీనత, ఆకలి తగ్గడం, అలసట, కడుపు నొప్పి, వికారం, విరోచనాలు, బరువు తగ్గడం వంటి అనారోగ్య సమస్యలు ఎదురవుతాయని, ఇవి వారి శారీరక ఎదుగుదల, చదువులో ఏకాగ్రత, మానసిక అభివృద్ధిపై ప్రతికూల ప్రభావం చూపుతాయని వివరించారు. ఈ సమస్యలను నివారించడానికి కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంను ప్రతి సంవత్సరం విజయవంతంగా నిర్వహిస్తున్నాయని తెలిపారు. ఆల్బెండజోల్ మాత్రలు నులిపురుగులను పూర్తిగా నిర్మూలించడంలో, రోగ నిరోధక శక్తిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల 3,36,136 మంది పిల్లలు మరియు యువతకు ఈ మాత్రలు అందించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి వైద్య ఆరోగ్య శాఖతో పాటు అన్ని సంబంధిత ప్రభుత్వ శాఖలు, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రతి పాఠశాల, వసతి గృహం, అంగన్వాడీ కేంద్రం, కళాశాలలో ఈ మాత్రలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ.. నులిపురుగుల నివారణ మాత్రల వలన ఎలాంటి ఆరోగ్య సమస్యలు రాకపోవడంతో పాటు, ఎలాంటి అపోహలు పెట్టుకోకూడదని ప్రజలకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని కోరారు. మధ్యాహ్న భోజనం అనంతరం మాత్రలు ఇవ్వాలని, 1–2 సంవత్సరాల వయసు పిల్లలకు సగం మాత్ర, 2–19 సంవత్సరాల వారికి పూర్తి మాత్ర నమిలి మింగేలా చేయాలని సూచించారు. ఆగస్టు 18 వరకు నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా 19 ఏళ్ల లోపు ప్రతి ఒక్కరికి మాత్రలు అందించడానికి సంబంధిత శాఖలు సమన్వయంతో కృషి చేయాలని ఎమ్మెల్యే కోరారు. నులిపురుగులు పిల్లల ఆరోగ్యాన్ని దెబ్బతీసే ప్రధాన కారణమని, వాటి నివారణ ద్వారా పిల్లలు ఆరోగ్యవంతంగా, చదువులో ప్రతిభ కనబరుస్తారని అన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జయలక్ష్మి, సిపిఓ సంజీవరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, బోధక సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారీకి సహకరించాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 11 (మహా):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారీ తోపాటు అవసరమైన పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు సహకారం అందించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. సోమవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ తో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలోనే కాకుండా అంతకు ముందుగా కూడా ఓటర్ల జాబితా సవరణలు, క్లైములు, అభ్యంతరాల పరిష్కారం మరియు అదనపు పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, మార్పు వంటి అంశాలపై తగిన సలహాలు, సూచనలు తీసుకుని అందుకు అనుగుణంగా తగిన చర్యలు తీసుకోవాలని భారత ఎన్నికల సంఘం ఆదేశించిందన్నారు.

### ఉద్యోగార్థులు, ఉద్యోగదారుల మధ్య వారధిగా

## డీఈఈటీ, అదనపు కలెక్టర్‌లు





**ఖమ్మం,మహా:** ఉద్యోగార్థులు, ఉద్యోగదారుల మధ్య వారధిగా డీ.ఈ.ఈ.టీ పని చేస్తుందని అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి.శ్రీనివాస రెడ్డిలు అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమ వారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణపై సంబంధిత అధికారులకు వివరించి తమ శాఖ ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. డీ.ఈ.ఈ.టి ప్లాట్ ఫార్మ్ , యాప్ పని తీరు పై సంబంధిత అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అద నపు కలెక్టర్ లు మాట్లాడుతూ డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ యాప్ ను నిరుద్యోగులు డౌన్ లోడ్ చేసుకుని తమ రెజ్యూమ్ అప్ లోడ్ చేస్తే, మార్కెట్ లో వారి నైపుణ్యాలకు అనుగుణంగా ఉన్న ఉపాధి అవకాశాలు లభిస్తాయని, పరిశ్రమలకు, నిరుద్యోగులకు వారధిగా డీ.ఈ.ఈ.టి పని చేస్తుందని అన్నారు.

# పాలస్తీనా సంఘీభావ ర్యాలీపై బీజేపీ ఆగ్రహం

## జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు.. చర్యలు తీసుకోవాలని డిమాండ్

- మానవత్వం కాదు మత-ఓటు రాజకీయాలే
- పిల్లలను ర్యాలీల్లో వాడటం - జాతీయ జెండాకు అవమానం
- మత రాజకీయాలకు చివరి హెచ్చరిక
- బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ఘాటు వ్యాఖ్యలు

**ఖమ్మం, మహా:** పాలస్తీనా సంఘీభావం పేరుతో ఇటీవల ఖమ్మంలో నిర్వహించిన ర్యాలీపై బీజేపీ ఘాటుగా స్పందించింది. జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు నేతృత్వంలో భాజపా నేతలు సోమవారం జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు సమర్పించారు. ఈ ర్యాలీలో పాఠశాల విద్యార్థులను అనుమతి లేకుండా పాల్గొనిపించడం, జాతీయ జెండాతో పాటు విదేశీ జెండాలను ఊపించడం, మతపరమైన భావజాలాన్ని పిల్లల మదిలో నింపే ప్రయత్నం చేయడం దేశ హితానికి విరుద్ధమని, నిర్వాహకులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కలెక్టర్‌కు అందజేసిన ఫిర్యాదులో, ఇటీవల జరిగిన ర్యాలీకి సంబంధించిన అన్ని సంఘటనలను బీజేపీ నేతలు వివరించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ, మానవత్వం పేరుతో ఓటు బ్యాంకు రాజకీయాలు ఆడటాన్ని ఖమ్మం ప్రజలు ఇక సహించబోరని హెచ్చరించారు. గాజా కోసం, పాలస్తీనా కోసం మీరు రోడ్లపై వేల ర్యాలీలు చేస్తారని, కానీ ఖమ్మం ప్రజల బాధలకు మాత్రం ఎప్పుడూ మౌనం వహిస్తున్నారని ఆయన మండిపడ్డారు. 2023లో కాల్వొట్టులో జరిగిన దారుణాన్ని గుర్తు చేస్తూ, ఒక హిందూ యువకుడిని ముస్లిం దుండగులు పెట్రోల్ పోసి మంటగలిపి హతమార్చిన సంఘటనపై ఒక్క స్పందన కూడా రాలేదని, రెండు నెలల క్రితం రైల్వే స్టేషన్ వద్ద 50 మంది ముస్లిం యువకులు టీ స్టాల్ యజమానిపై దాడి చేసినప్పుడు కూడా ఎటువంటి ఆందోళన కనిపించలేదని ఆయన ప్రశ్నించారు. అదే సమయంలో గాజా కోసం రాత్రింబగళ్లు ర్యాలీలు, ప్రెస్ మీట్లు, మీడియా కవరేజీలు నిర్వహించగలిగితే, ఇక్కడి ప్రజల బాధలపై మౌనం ఎందుకు అనే ప్రశ్నకు సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సాయి గణేష్ నగర్ లవ్ జిహాద్ కేసు, తుమ్మలగడ్డలో మహిళలపై బెదిరింపులు, నరసింహా స్వామి ఆలయంలో దళిత మహిళపై వేధింపులు, ముష్టికుంట, కోడుమూరులో హిందూ మహిళలపై గంజాయి దాడులు – ఈ అన్నీ జరిగినా కూడా, మానవత్వం పేరుతో గొంతు విప్పిన వారంతా మౌనమే వహించారని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో గంటేల విద్యాసాగర్, సన్నీ ఉదయ ప్రతాప్, దేవకి వాసుదేవరావు, నున్న రవికుమార్, అల్లిక అంజయ్య, మందడపు సుబ్బారావు, నల్లగట్టు ప్రవీణ్ కుమార్, మందా సరస్వతి, గుత్తా వెంకటేశ్వర్లు,ఆర్ వి ఎస్ యాదవ్, ఈదుల భద్రం , వేల్పుల సుధాకర్, రజినీ రెడ్డి, శ్రీరామనేనిమణి, తదితరులు పాల్గొన్నారు.







## ఉత్సాహభరితంగా 'రెడ్ రన్' - యూత్ ఫెస్ట్ 2025 పోటీలు



**ఖమ్మం, మహా:** తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాల మేరకు యూత్ ఫెస్ట్ 2025లో భాగంగా సోమవారం సర్దార్ పటేల్ స్టేడియంలో 5 కిలోమీటర్ల 'రెడ్ రన్' కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 10 గంటలకు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. కళావతి బాయి జెండా ఊపి పోటీని ప్రారంభించారు. బాలురు, బాలికల విభాగాలుగా నిర్వహించిన ఈ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి రూ.1,000, రెండో బహుమతి రూ.500గా ఇవ్వబడింది. బాలికల విభాగంలో కుమారి అఫ్రీన్, నాగజ్యోతి, బాలుర విభాగంలో అనిల్, గోపి విజేతలుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ శ్రీనివాసులు, జిల్లా యూత్ అఫైర్స్ డీఎస్ఓ, వివిధ కళాశాలల ప్రోగ్రాం ఆఫీసర్లు, ఎయిడ్స్ నియంత్రణ సిబ్బంది డి. సత్యకుమార్, మహమూద్ అలీ, వీరయ్య, రామకృష్ణ, నెహ్రూ యువ కేంద్రం ప్రతినిధి భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓట్ల చోరీపై ప్రజల్లోకి కాంగ్రెస్



**ఖమ్మం, మహా:** బీజేపీ ఎలక్టోరల్ మోసాలకు పాల్పడుతోందన్న ఆరోపణలపై కాంగ్రెస్ పార్టీ క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించనుంది. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ నేతృత్వంలో ఈ అంశాన్ని గ్రామాలు, మండలాలు, నియోజకవర్గాల వరకు తీసుకెళ్లే నిర్ణయం తీసుకున్నారు. సోమవారం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్‌లో బీజేపీ ఓట్ల చోరీపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ జావేద్, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ తదితర నాయకులు పాల్గొన్నారు. "బీజేపీ ఎలక్టోరల్ మోసాలు ప్రజలకు అర్థమయ్యేలా వివరించడం మా బాధ్యత" అని పువ్వాళ్ల దుర్గాప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన అనేక విభాగాల నాయకులు, కార్యకర్తలు, మీడియా ప్రతినిధులు హాజరయ్యారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**అశ్వారావుపేట, ఆగస్టు 11:** అశ్వారావుపేట నియోజకవర్గంలోని లబ్ధిదారులకు రూ.13,15,000 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను సోమవారం ఎమ్మెల్యే జారె అదినారాయణ అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన నిరుపేదలు సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలుస్తోందని ఆయన పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలకు వైద్యసేవలతో పాటు చికిత్స ఖర్చులు కూడా సీఎంఆర్ఎఫ్ ద్వారా అందించడం సంతోషకరమని చెప్పారు. ఈ సహాయం లబ్ధిదారుల ముఖాల్లో చిరునవ్వులు పూయిస్తోందని, అందువల్ల ముఖ్యమంత్రి చిరకాలం గుర్తుండిపోతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసిన వైరా ఎమ్మెల్యే




**జూలూరుపాడు, ఆగస్టు 11, (మహా):** జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో మండల ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ప్రారంభానికి విచ్చేసిన ఎమ్మెల్యే కి విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులు, స్థానిక వైద్య బృందం ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆల్బెండజోల్ మాత్రలు తీసుకోవడం వలన పిల్లలు చాలా రకాల ఆరోగ్య సమస్యల నుండి బయటపడతారని తెలిపారు. కావున మండల వ్యాప్తంగా రెండు సంవత్సరాల వయస్సు నుండి 19 సంవత్సరాల లోపు వారందరూ తప్పనిసరిగా ఈ మాత్రలు మింగాలని సూచించారు. మండలంలోని గ్రామాలలో, పాఠశాలల్లో పిల్లలందరికీ మాత్రలను పంపిణీ చేయాలని మండల వైద్య సిబ్బందికి సూచించారు. మండల వ్యాప్తంగా ప్రజలందరూ గమనించి ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసే ఈ మందులను వినియోగించుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తుందని అన్నారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి వెంకటేశ్వర్లు, ఎంఈఓ జుంకీలాల్, లేళ్ళ వెంకటరెడ్డి, మంగీలాల్ నాయక్, దుద్దుకూరి మధుసూదనరావు, లచ్చు నాయక్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం,మహా:** ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అదనపు కలెక్టర్లు డాక్టర్ పి.శ్రీజ, పి.శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాకు సంబంధించి 292 సి.ఎం. ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయని, వీటితో పాటు జిల్లా ప్రజావాణిలో పెండింగ్ ఉన్న వాటిని కూడా త్వరితగతిన డిస్పోజ్ చేయాలని అన్నారు. ప్రజా ప్రతినిదులు వివిధ అంశాలపై అందించిన 46 దరఖాస్తులు పరిశీలించి 3 రోజులలో క్లియర్ చేయాలని అన్నారు. ప్రజాప్రతినిధుల దరఖాస్తు పరిష్కారం మనం చేయలేని పక్షంలో దానికి గల కారణాలు తెలుపుతూ లేఖ రాయాలని కలెక్టర్ తెలిపారు. వార్తా పత్రికలో ప్రచురితమయ్యే 75 ప్రభుత్వ వ్యతిరేక వార్తలకు సంబంధించి సంబంధిత శాఖ అధికారులు ఫాలో అప్ చేస్తూ రిపోర్ట్ వారం రోజులలో అందించాలని అన్నారు. ఆగస్టు 14 నుంచి 17 వరకు విస్తారంగా వర్షాలు పడతాయని వాతావరణ శాఖ సూచనలను జారీ చేసినందున అధికారులు అప్రమత్తంగా హెడ్ క్వార్టర్ లో అందుబాటులో ఉండాలని అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని, ఆగస్టు 12 సాయంత్రం లోపు ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగుల జాబితా పంపాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ ప్యానల్స్ ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయించిందని, దీనికి సంబంధించి అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. పాలసీమకు పాలస్తీనాకు సంఘీభావంగా ఖమ్మంలో జరిగిన ర్యాలీ తీరుపై బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు నేతృత్వంలో కలెక్టర్ ఫిర్యాదు చేశారు. పాఠశాల విద్యార్థులకు పరాయి దేశ జెండాలు ఇచ్చి మత విద్వేషాలను పెంచి పోషించే విధంగా ర్యాలీ నిర్వహించారని ఫిర్యాదు చేశారు. తక్షణమే దీనిపై తగు విచారణ నిర్వహిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. వైరా మున్సిపాలిటీ ఎస్సీ కాలనీకు చెందిన డి.రాంబాబు ఇంటి నెంబర్ కోసం దరఖాస్తు చేసుకున్నానని, తమకు ఇంటి నెంబర్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, వైరా మున్సిపల్ కమీషనర్ కు రాస్తూ నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

## అల్బెండజోల్ మాత్రలు తీసుకొని నులి పురుగుల నుండి రక్షణ పొందాలి



**ఖమ్మం,మహా:** చిన్నారుల్లో శారీరక, మానసిక ఎదుగుదలను నిరోధించే నులి పురుగులను అల్బెండజోల్ మాత్రల ద్వారా పూర్తిస్థాయిలో నిర్మూలిస్తే పిల్లలకు రక్షణతో ఆరోగ్యం బాగుంటుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకొని సోమవారం ఎన్ఎస్పీ క్యాంప్ రోడ్ లోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వైద్యా, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొని విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలను స్వయంగా అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలోని 1 నుండి 19 సంవత్సరాల వయస్సు ఉన్న 3,11,317 మంది పిల్లలకు నులిపురుగుల నివారణ మందులు అందించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. నులిపురుగుల నివారణ పంపిణీ కోసం జిల్లాలో మొత్తం 3458 విద్యాసంస్థలలో ఏర్పాట్లు చేశామన్నారు.

## నులి పురుగుల నివారణతో ఆరోగ్యవంతమైన జీవితం



**నేలకొండపల్లి, ఆగస్టు 11 మహా :** నులి పురుగుల నివారణ తో ఆరోగ్య వంతమైన జీవితమని మండల వైద్యాధికారి డాక్టర్.ఆర్.శ్రావణ కుమార్ సూచించారు. జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా పాఠశాలలో అవగాహన కార్యక్రమం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...చిన్నారులలో రక్తహీనత, పౌష్టికాహారం లోపం వలన నులి పురుగుల వస్తాయని అన్నారు. వీటిని పట్టించుకోకపోతే ప్రాణాంతక పరిణామాలు సంభవిస్తాయని అన్నారు.

## పిల్లలను రక్తహీనత నుండి కాపాడండి



**కూసుమంచి, మహా:** కూసుమంచి మండలంలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా సోమవారం మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కాలేజీల్లో, పిల్లలకు ఆల్బెండేజర్ టాబ్లెట్లను కూసుమంచి మెడికల్ ఆఫీసర్ సాయికుమార్ సిబ్బంది ఆధ్వర్యంలో 300 మంది పిల్లలకు పంపిణీ చేశారు .ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ అజిత్ కుమార్ మాట్లాడుతూ కడుపులో నులిపురుగులు ఉండడం వల్ల బాల, బాలికల్లో పోషకాహార లోపం రక్తహీనత పెరుగుదల తగ్గుతుందని అందుకే ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఆల్బెండేజర్ టాబ్లెట్లు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఏఎన్ఎం సరిత, వైద్య సిబ్బంది ,ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## వనమహోత్సవం ప్రారంభించిన నాయకులు

**కూసుమంచి, ఆగస్టు 11, మహా:** కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలో సోమవారం వనమహోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ అనుదీఫ్ పర్యవేక్షణలో గోపాలరావుపేట నుంచి కూసుమంచి వరకు రహదారి పక్కనే 1000 మొక్కల నాటే కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులు, పంచాయతీ కార్యదర్శి రాజేష్ ప్రారంభించారు. జీళ్ళచెరువులో సుమారు మూడు కిలోమీటర్ల పాటు మొక్కలను వేస్తున్నామన్నారు. రెండు రోజుల్లో మొక్కలు నాటడం పూర్తి చేస్తామని కార్యదర్శి రాజేష్ తెలిపారు. ప్రతి మొక్కకు ట్రీ గాడ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంద్ర అంజయ్య, ఐతగాని నాగేశ్వరరావు, కొండా శ్రీనివాస్ రావు, అంబాల లింగయ్య, ముద్రబోయిన సత్యనారాయణ, తమ్మరబోయిన లక్ష్మయ్య నాగయ్య పాల్గొన్నారు.



05
FOLLOW: @ANNTELUGU
12-8-2025
WWW.EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# సెలవులకు ఊరెళ్తున్నారా.. జాగ్రత్తలు పాటించండి

## దూర ప్రయాణాలు చేసేవారు సమాచారం అందించండి



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 11 (మహా):** జిల్లాలో ఇండ్లకు తాళాలు వేసి దూర ప్రయాణాలు చేసేవారు తగు జాగ్రత్తలు పాటించాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రజలకు సూచించారు. వరుసగా సెలవులు రావడంతో చాలా మంది దూర ప్రయాణాలు చేస్తారు. ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారని, ఇంటిని వదిలి దూర ప్రయాణాలు చేసే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ నెల 15,16 మరియు 17 తారీఖులలో వరుస సెలవుల దృష్ట్యా చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని, జిల్లా ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు. అంతర్రాష్ట్ర దొంగల ముఠా మన జిల్లా పరిసర ప్రాంతాల్లో సంచరిస్తున్నట్లు పోలీసు వారికి సమాచారం అందిందని తెలిపారు.ఈ దొంగల ముఠా తాళం వేసి ఉన్న ఇండ్లలో దొంగతనాలకు పాల్పడుతున్నారని తెలిపారు. పోలీసు శాఖ తరపున రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీని ముమ్మరం చేస్తున్నామన్నారు.ఈ విషయంలో జిల్లా పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు పలు సూచనలు చేశారు. దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నెంబర్‌ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు.దీంతో వారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకుని ఊర్లెల్లిన వారి ఇండ్ల పరిసర ప్రాంతాల్లో నిఘాను ఏర్పాటు చేస్తామని తెలిపారు.మీరు ఇంట్లో లేని సమయంలో మీ ఇంటిని గమనిస్తూ ఉండమని మీ ఇంటి దగ్గర గల మీకు నమ్మకమైన ఇరుగు పొరుగు వాళ్ళకు చెప్పడం మంచిదన్నారు.విలువైన వస్తువుల సమాచారాన్ని,వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదని సూచించారు.ఇంట్లో బంగారు నగలు,నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం అన్నారు.ఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను తమ వెంట తీసుకెళ్లాలి.బ్యాగుల్లో బంగారు నగలు,డబ్బు పెట్టుకొని ప్రయాణం చేస్తున్నప్పుడు బ్యాగులు తమ దగ్గరే పెట్టుకోవాలని సూచించారు.ప్రజలు నిరంతరం పోలీసులతో సమన్వయంగా సహకరిస్తే చోరీలను నియంత్రించడం చాలా సులభమని తెలిపారు.ఇండ్లలో,కాలనీల్లో దొంగతనాల నివారణకు స్వచ్ఛందంగా సీసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ముఖ్యంగా మన జిల్లాలోని సింగరేణి, కె టి పి ఎస్ , నవభారత్, ఐ టి సి, బి టి పి ఎస్ మరియు ఇతర ప్రభుత్వ మరియు ప్రైవేటు కంపెనీల యాజమాన్యాలు తమ ఉద్యోగుల నివాస కాలనీలలో, గేటెడ్ కమ్యూనిటీలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని, పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేసుకోవాలని ౹ాచించారు. అనుమానాస్పద, కొత్త వ్యక్తుల కదలికలపై జిల్లా కమాండ్ కొంట్రోల్ నంబరు “8712682128” కు గానీ,డయల్ 100 నకు గానీ ఫోన్ చేసి సమాచారం అందించాలని ఎస్పీ రోహిత్ రాజు కోరారు.

# కల్తీ గుడుంబా వల్ల నా కుమారుడి మరణించాడు



**టేకులపల్లి - మహా :** ఇటీవల కాలంలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన యనకంటి రవికాంత్ తల్లితండ్రులు స్థానిక విలేక రుల సమావేశంలో మాట్లా డుతూ... మా కుమారుడి మృతికి కారణం గుడుంబా అమ్మకదారులేనని అనుమానంగా ఉందని లేదా వారి మిత్రులు ఫోన్ చేసి పిలిచి గుడుంబాలో విష పదార్థం కలిపి ఉంటారని మా యొక్క అనుమానమని తెలిపారు కల్తీ గుడుంబా వల్ల మా కుటుంబంలో జరిగిన విషాదం ఏ కుటుంబంలో జరుగుకూడదని యనకంటి రవికాంత్ తండ్రి యనకంటి అర్జున్ రావు తన ఆవేదనను తెలిపారు.

# గంటన్నర నిలిచిన కాకతీయ ఎక్స్‌ప్రెస్



**కారేపల్లి, మహా:** కారేపల్లి రైల్వే జంక్షన్‌లో కోతుల గుంపు సోమవారం భీభత్సం సృష్టిం చాయి. కోతులు కారేపల్లి రైల్వే స్టేషన్ సమీపంలోని క్యాబిన్ వద్ద రైల్వే విద్యుత్ లైన్‌పై గెంతుతూ ఆటలా డాయి. ఒక కోతి విద్యుత్ తీగ కు తాకటంతో దానికి విద్యుద్ఘాతం తలిగి పెద్ద శబ్దం వచ్చి అక్కడే మృతి చెందింది. ఆదే సమయంలో విద్యుత్ వైరు కూడా తెగి కిందకు వేలాడింది. విద్యుత్ వైరు తెగిన విషయం గమనించిన రైల్వే అధికారులు ఆదే సమయంలో కొత్తగూడెం నుండి సికింద్రబాద్ వెళ్తున్న కాకతీయ ఎక్స్‌ప్రెస్ ను స్టేషన్‌లో నిలిపివేశారు. రైల్వే లైన్ మరమ్మత్తులు చేసిన అనంతరం గంటన్నర తర్వాత కాకతీయ కు అధికారులు క్లియరెన్స్ ఇచ్చారు.

# నులిపురుగుల మందుల పంపిణి

**కామేపల్లి, ఆగస్టు 11 - మహా:** జాతీయ నులిపురుగుల నిర్మూలన సందర్భంగా మండలంలో సోమవారం మండల ప్రత్యేక అధికారి మధుసూదన్ సారధ్యంలో అన్ని గ్రామ పంచాయతీ లోని అంగన్వాడీ కేంద్రాల్లో, పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు,,జూనియర్ కళాశాల మరియు అంగన్వాడి సెంటర్లకు వెళ్లని పిల్లలకు టాబ్లెట్లు వేయడంజరిగినది ఈసందర్భంగాఆయనమాట్లాడుతూఒక టాబ్లెట్ నాలుగు వందల ఎంజి టాబ్లెట్ ఒక సంవత్సరం నుండి రెండు సంవత్సరాల వరకు ఆఫ్ ట్యాబ్లెట్ వేయడం జరిగిందన్నారు రెండు సంవత్సరాల నుండి పంతొమ్మిది సంవత్సరాల వరకు ఒక టాబ్లెట్ వేసువచ్చని సూచించారు,మనమండలంలోనిబాలబాలికలు మొత్తము 6073 పిల్లలు ఉన్నారు ఈ రోజు 5584 పిల్లలకు టాబ్లెట్స్ మింగించడం జరిగినది తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ సుధాకర్,ఎంపీడీవో రవీందర్,ఎంఈఓ వెంకట్,ఎంపీ ఓ ప్రభాకర్ రెడ్డి, సిడిపిఓ మెడికల్ ఆఫీసర్ శిరీష, వైద్య సిబ్బంది కె కే వెంకటేశ్వర్లు, హెచ్ ఈ ఓ, డి రాధాకృష్ణ సూపర్వైజర్ , తిరుమలయ్య హెల్త్ అసిస్టెంట్, ఏఎన్ఎం పాల్గొన్నారు.









# విద్యాలయాల్లో నులిపురుగు నివారణ మాత్రలను పంపిణి



**కారేపల్లి, మహా :** కారేపల్లి మండలంలోని విద్యాలయాలలో సోమవారం నులిపు రుగు నివారణ మాత్రలను పంపిణి చేశారు. కారేపల్లి మోడల్ స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు ఎంపీడీవో మల్లెల రవీంద్రప్రసాద్, మండల వైద్యాధికారి బీ.సురేష్ లు అల్బెండజోల్ మాత్రలను అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నులిపురుగులు ఎదిగి పిల్లల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయన్నారు. వి ద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించా లన్నారు. చేతులు తప్పని సరిగా శుభ్రం చేసుకుంటూ ఉండాలన్నారు. ప్రిన్సిపాల్ ప్రేమ్ కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నరేందర్‌రావు, పీఆర్ ఏఈ రాజశేఖర్, హెల్త్ సూపర్‌వైజర్ సూర్యం, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నేతల అక్రమ అరెస్ట్ సిగ్గుచేటు



**నేలకొండపల్లి, ఆగస్టు 11 మహా:** కాంగ్రెస్ అగ్ర నేతల అరెస్ట్ చేయటం సిగ్గు చేటు అని కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం అధ్యక్షుడు బచ్చలకూరి నాగరాజు పేర్కొన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు...పార్లమెంట్ నుంచి ఈసీ కార్యాలయం వరకు బయలుదేరిన ర్యాలీలో అగ్ర నేతలు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్గాంధీ. ప్రియాంక గాంధీ లతో పాటు ఎంపీలను అక్రమంగా అరెస్ట్ చేయటం ను తీవ్రంగా ఖండించారు. ఓట్ల అవకతవకల పై విపక్ష పార్టీల ఎంపీలు ఆందోళన చేపట్టారని అన్నారు. ఓట్ల చోరీ పై పార్లమెంట్ లో రాహుల్గాంధీ నిలదీస్తే కనీసం సమాధానం చెప్పలేదని మండిపడ్డారు. అక్రమ అరెస్ట్లతో ఉద్యమం ను ఆపలేరని పేర్కోన్నారు. బీజేపీ పతనం మొదలైందని అన్నారు. ఓట్ల చోరీ పై బహిరంగ చర్చకు రావాలని సవాల్ ‘ –విసిరారు. ఈ విలేకర్ల సమావేశంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జె రిపోతుల అంజిని కడియాల నరేష్ లు ఉన్నారు..

# కరెంట్ షాక్తో వ్యక్తి మృతి



**నేలకొండపల్లి, ఆగస్టు 11 మహా:** మద్యం మత్తులో మందు కోసం వెళ్లి... ఓ దుకాణం రేకులు తొలిగించి.. మద్యం సీసా తీసుకుంటుండుగా.. ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై మృతి చెందిన ఘటన మండలం లో చోటు చేసుకుంది. పోలీసుల కధనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని కోనాయిగూడెం గ్రామానికి చెందిన బొడ్డు పిచ్చయ్య (54) అనే వ్యక్తి ఆదివారం రాత్రి స్థానిక ఓ దుకాణం రేకు ను తొలిగించి... మద్యం తీసుకుంటుండుగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురైయ్యాడు. దీంతో అక్కడిక్కడే మృతి చెందాడు...మృతుడు భార్య కరుణ ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. స్థానిక ప్రభుత్వ హస్పిటల్ లో లి మృతదేహం కు పోస్టుమార్టమ్ ను నిర్వహించారు.

# నాగమణి మృతి పార్టీకి తీరని లోటు: నామ

**అశ్వరావుపేట, మహా:** అశ్వారావుపేట నియోజకవర్గం, దమ్మపేట మండలానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు, ఉమ్మడి ఖమ్మం జిల్లా మహిళా విభాగం మాజీ అధ్యక్షురాలు, పార్టీ వ్యవస్థాపక కార్యకర్త నాగమణి ఆకస్మిక మరణం పట్ల బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. పార్టీ బలోపేతానికి కృషి చేయడం తో పాటు, మహిళా కార్యకర్తలకు మార్గదర్శకత్వం వహించిన వ్యక్తిగా నాగమణి గుర్తుండిపోతారని ఆయన పేర్కొన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**మధిర, మహా:** రానున్న 48 గంటల్లో ఆ తర్వాత కూడా తెలంగాణ రాష్ట్రంలో, సరిహద్దు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో అల్పపీడన ద్రోణి ఏర్పడడం ద్వారా మోస్తారు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తుఫాను హెచ్చరికల కేంద్రం ఇచ్చిన ఆదేశాల మేరకు మధిర ఎరుపాలెం బోనకల్ మండలాల పరిధిలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మధిర రూరల్ సీఐ డీ. మధు కోరారు. కృష్ణ నదీ పరివాహక ప్రాంతంలో ఎగువ ప్రాంతంలో కురిసే వర్షాలతో వచ్చే వరద నీటి ద్వారా కట్టలేరు మధిర వైరా రివర్లు వీటితోపాటు చెరువులకు వరద నీరు వచ్చే ప్రభావం ఉన్న నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. అలాగే చేపల వేటకు, పశువులను ఏరులలోకి చెరువులలోకి తీసుకువెళ్లే వారు తుఫాను హెచ్చరికల నేపథ్యంలో ఇటువంటి పనులకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు.

# శతాధిక వృద్ధురాలు మృతి

**ఖమ్మం క్రైమ్, మహా:** ఖమ్మం గుట్టల బజార్ కు చెందిన గొర్రెపాటి పెద్ద వెంకమ్మ (120)మృతి చెందారు.వృద్ధురాలుకు 5 మంది సంతానం,నలుగురు కుమార్తెలు,ఒక కుమారుడు.మృతురాలి స్వస్థలం కామేపల్లి మండలంలోని పుల్లూరు. పేర్ల ఈదయ్య–మంగమ్మ సంతానం 8 మంది లో మృతురాలు పెద్ద వెంకమ్మ పెద్దకూతురు.5తరాలు చూసిన పెద్ద వెంకమ్మ మరణంతో కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# యాదవుల రేజంగ్ లా రాజ్ కలశ యాత్ర



**ఖమ్మం సిటీ, మహా:** ఖమ్మం జిల్లాలో ఈ నెల 13, 14 తేదీల్లో అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో యాదవ రేజంగ్ లా రాజ్ కలశ యాత్ర జరుగనుంది. ఈ యాత్రను రాజకీయాలు, వర్గాలకు అతీతంగా జిల్లా యాదవులు విజయవంతం చేయాలని మహాసభ జిల్లా గౌరవాధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ పిలుపునిచ్చారు. సోమవారం ఖమ్మం కృష్ణ ఫంక్షన్ హాల్లో జరిగిన యాదవ సంఘం ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడారు. 1962 భారత్–చైనా యుద్ధంలో అహిర్ (యాదవ) రెజిమెంట్‌కు చెందిన 114 మంది వీరులు ప్రాణత్యాగం చేసి దేశాన్ని కాపాడారని, అయినప్పటికీ వారి త్యాగాలను దేశం విస్మరించడం దురదృష్టకరమని వక్తలు ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో మొరిమేకల కోటయ్య, పొదిల సతీష్, బమ్మిడి శ్రీనివాస్, సత్తి వెంకన్న, బొల్లి కొమరయ్య, మొరిమేకల అమరయ్య, చెవుల ఖాదర్ బాబా, తుప్పాతి రవికుమార్, తెల్లబోయిన రమణ తదితరులు పాల్గొన్నారు.

# దివంగత రామాంజనేయులు విగ్రహావిష్కరణ



**ఖమ్మం సిటీ, మహా:** ఖమ్మం నగరంలోని సారథినగర్‌లో దివంగత పిట్టల బాబు రామాంజనేయులు విగ్రహాన్ని ఆవిష్కరించారు. మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ కార్పొరేటర్ తోట రామారావు, సహకార శాఖ ఉద్యోగుల సంఘం జాతీయ అధ్యక్షులు కనకం జనార్ధన్ రావు కలిసి విగ్రహావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం డివిజన్ అధ్యక్షులు శబాసు రమణ, ప్రధాన కార్యదర్శి ఆకుల సత్యనారాయణ, వలిశెట్టి వెంకట నర్సయ్య, నవీన్, నరసింగు నాగేశ్వరరావు, కందికొండ వెంకటేశ్వర్లు, కనకం భద్రయ్య, ప్రముఖ న్యాయవాది కనిశెట్టి మధుసూదనా రావు, మేచిన్ని రామకృష్ణ, కనిశెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా సరఫరా చేయాలి



**వైరా, మహా:** ఖరీఫ్ సీజన్లో యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడుతున్నారు అని, ఎరువులు సరఫరా లో సహకార సంస్థలు, ప్రైవేటు డీలర్లు ద్వారా అవసరమైన మేరకు సరఫరా చేయాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. రైతులకు అవసరమైన యూరియా అందుబాటులో ఉంచాలి అని డిమాండ్ చేస్తూ రైతులు సోమవారం పాలడుగు సొసైటీ గోదాములు వద్ద వ్యవసాయ అధికారి, సొసైటి అధికారులు ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు యూరియా సరఫరా లేక రైతులు ఎదుర్కొంటున్న సమస్యను జిల్లా అధికారులుకు ఫోన్ లో వివరించారు. వైరా మండలం లో , ఇరవై వేల ఎకరాల విస్తీర్ణంలో వరి, మరో పది వేల ఎకరాల్లో పత్తి సాగు అవుతుంది అని రెండు పంటలకు ఆగస్టు సెప్టెంబర్ నెలలు యూరియా వినియోగం అవసరం ఎక్కువగా ఉంటుంది అని వైరా మండలం లో రైతులకు అవసరమైన యూరియా సకాలంలో సరఫరా చేయాలి అని వివరించారు .

# తెలంగాణవ్యాప్తంగా ఘనంగా తీజ్ ఉత్సవాలు

**ఖమ్మం సిటీ, మహా:** గోర్ బంజారా సంప్రదాయాలను ప్రతిబింబించే తీజ్ ఉత్సవాలు ఈ సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరిగాయి. శ్రావణ మాసంలో తొమ్మిది రోజులపాటు పెండ్లి కాని యువతులు గోధుమలను నానబెట్టి మొలకలు వచ్చేవరకు పూజలు చేసి, చివరి రోజు శోభాయాత్ర నిర్వహించి చెరువులు, నదుల్లో నిమజ్జనం చేశారు. ఈ ఉత్సవాలు తెలంగాణలోని 33 జిల్లాలతో పాటు హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ, వరంగల్ కాకతీయ యూనివర్సిటీ, ఖమ్మం బంజారా భవన్, ఎదులాపురం, శ్రీరామ్ నగర్ తదితర ప్రదేశాల్లో కూడా నిర్వహించబడ్డాయి. గోర్ బంజారా జాతి విశిష్టతను చాటిన ఈ వేడుకలకు రాష్ట్ర గోర్ బంజారా ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు భూక్యా శోభన్ నాయక్ సహా పలువురు నేతలు అభినందనలు తెలిపారు.

# శుభ్రతతో వ్యాధులను దూరం చేయొచ్చు

**టేకులపల్లి - మహా :** టేకులపల్లి ప్రభుత్వ హై స్కూల్ లో సులానగర్ పదవికి ఆరోగ్య కేంద్రం డాక్టర్ కందుల దినేష్ నేతృత్వంలోని వైద్య సిబ్బంది జాతీయ నూలి పురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య హాజరై పిల్లలకు నులిపురుగుల నివారణ కు ఆల్బెండజోల్ మాత్రను పిల్లలకు నోటి ద్వారా అందించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల శుభ్రత పాటిచ్చినట్లయితే చాలా వెదురు రాకుండా కాపాడుకోవచ్చని కాబట్టి పిల్లలందరూ స్కూల్ పరిసరాలు ఇంటి పరిష్కారం పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిల్లల పొట్టలో నులిపురుగులు ఉండడం వల్ల రక్తహీనత వయస్సుకు తగ్గ ఎదుగుదల లేకపోవడం అలసట తరచూ వ్యాధుల పార్టీ తొందర చదువులో ఆటల్లో వెనుకబడిపోవడం వంటి లక్షణాలు ఉంటాయి. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు మోహన్ రావు ఆరోగ్య విస్తరణ అధికారి దేవాలయం కమ్యూనిటీ హెల్త్ పార్వతి సూపర్వైజర్ గుజ్జ విజయ నాగ బండి వెంకటేశ్వర్లు కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ ఆత్మ కమిటీ చైర్మన్ బోడ మంగిలాల్ రెడ్యానాయక్ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# వంగవీడు జవహర్ ప్రాజెక్ట్ మరో జాలముడి ప్రాజెక్ట్ కాకూడదు

**మధిర, మహా:** మధిర నియోజకవర్గంలో ప్రతిపాదిత వంగవీడు జవహర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ మరో జాలముడి లేదా అండర్ డ్రైనేజ్ ప్రాజెక్టుల వలె నిర్లక్ష్యానికి గురికాకూడదని బిఆర్ఎస్ పార్టీ మధిర నియోజకవర్గ ఇన్‌చార్జ్, జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం మధిరలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కమల్ రాజు మాట్లాడుతూ, “నిన్న శంకుస్థాపన చేసిన వంగవీడు జవహర్ ప్రాజెక్ట్ రైతులకి నీరు అందించే ప్రాజెక్ట్ కావాలి. ఇది కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం ప్రారంభించి, తర్వాత నిర్లక్ష్యం చేయబడే ప్రాజెక్ట్‌గా మారకూడదు” అని హెచ్చరించారు.అంతకుముందు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనను తప్పుబట్టిన ఆయన, “స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి 1983 వరకు రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం మధిర నియోజకవర్గాన్ని పూర్తిగా విస్మరించింది. ఆ కాలంలో ఇక్కడి నీటిపారుదల సమస్యలు పట్టించుకోలేదు” అని విమర్శించారు.సీతారామ ప్రాజెక్టు ప్రాధాన్యతను ప్రస్తావిస్తూ, “సీతారామ ప్రాజెక్టును పూర్తిచేస్తే వంగవీడు వంటి ఇరిగేషన్ ప్రాజెక్టులు అవసరం ఉండవు. కాబట్టి ముందుగా సీతారామ ప్రాజెక్టును పూర్తి చేసి, వైరా, పాలేరు ప్రాజెక్టులను నింపాలి. అప్పుడే జవహర్ ప్రాజెక్టుకు నీరు అందుతుంది” అని సూచించారు.



మహా పత్రిక
ANN తెలుగు

# కాశ్మీర్ లోయలో విషాదం

- సూర్యతండా వీరజవాన్ బలి
- దేశ సేవలో ప్రాణం అర్పించిన బానోత్ అనిల్
- గ్రామమంతా శోకసంద్రం





**కారేపల్లి, మహా:** దేశ సరిహద్దు భద్రత కోసం అచంచల ధైర్యంతో విధులు నిర్వర్తిస్తున్న ఓ తెలుగు తేజం వీరమరణం పొందాడు. కాశ్మీర్ లోయ ప్రాంతంలో సోమవారం ఉదయం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో సూర్యతండా గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ బానోత్ అనిల్ (30) ప్రాణాలు కోల్పోయాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం – విధి నిర్వహణలో భాగంగా గస్తీ ప్రాంతానికి ఆర్మీ ట్రక్‌లో వెళ్తుండగా, ప్రమాదవశాత్తు వాహనం అదుపు తప్పి లోయలో పడిపోయింది. తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందిన అనిల్ శరీరాన్ని ఆర్మీ అధికారులు గాలింపు చర్యల అనంతరం వెలికి తీశారు. రెండు సంవత్సరాల క్రితమే ఆర్మీలో చేరి దేశసేవలో తన జీవితాన్ని అంకితం చేసిన అనిల్, అతి తక్కువ కాలంలోనే సైనిక సమాజంలో కృషి, క్రమశిక్షణతో మంచి పేరు తెచ్చుకున్నాడని సహచర జవాన్లు గుర్తుచేసుకున్నారు. మరణవార్త విని సూర్యతండా గ్రామం ఒక్కసారిగా శోక సముద్రంలో మునిగిపోయింది. పల్లె వీధుల్లో కన్నీటి తడినీటి వాతావరణం నెలకొంది. ‘‘దేశాన్ని కాపాడే క్రమంలో తన ప్రాణం అర్పించాడు’’ అంటూ పలువురు గ్రామస్తులు అనిల్ త్యాగాన్ని స్మరించారు. భార్య రేణుక, కేవలం ఎనిమిది నెలల చిన్నారితో అనిల్ అనుబంధం ఇక జ్ఞాపకాలలో మాత్రమే మిగిలిపోవడం అందరినీ కంటతడి పెట్టించింది. అనిల్ మృతదేహాన్ని త్వరలో స్వగ్రామానికి రవాణా చేసి, ప్రభుత్వ మర్యాదలతో అంత్యక్రియలు నిర్వహించనున్నారు. సరిహద్దులో జరిగే కఠిన పరిస్థితుల మధ్య జవాన్ల త్యాగం దేశ గౌరవాన్ని నిలబెడుతుందని గ్రామ పెద్దలు తెలిపారు.

## రాహుల్ గాంధీ అరెస్ట్ ను నిరసిస్తూ ధర్నా



**జూలూరుపాడు, ఆగస్టు 11, (మహా):** లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఇండియా కూటమి ఎంపీల అక్రమ అరెస్ట్ లను నిరసిస్తూ, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సోమవారం సాయంత్రం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంగీలాల్ నాయక్ మాట్లాడుతూ.. కేంద్రంలో బిజెపి పార్టీ నరేంద్ర మోడీ ప్రభుత్వం నియంత పాలన కొనసాగిస్తుందని అన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ, ప్రశ్నించే ప్రతిపక్ష నాయకులను అక్రమంగా అరెస్ట్ చేయడం హేయమైన చర్య అన్నారు. అక్రమ అరెస్టులకు భయపడే వ్యక్తి రాహుల్ గాంధీ కాదని, వారిది దేశం కోసం త్యాగాలు చేసే కుటుంబమని గుర్తు చేశారు. దమ్ముంటే వచ్చే ఎన్నికల్లో బ్యాలెట్ పై గెలిసి చూపించాలని బిజెపి ప్రభుత్వానికి సవాలు విసిరారు. వెంటనే అరెస్ట్ చేసిన ఇండియా కూటమి లోక్ సభ సభ్యులందరినీ విడుదల చెయ్యాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర, దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మోడీ ప్రభుత్వం పై నిరసన జ్వాలలు రగులుతాయని హెచ్చరించారు. విషయం తెలిసిన స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పార్టీ నాయకులతో మాట్లాడి ధర్నాను విరమింప చేశారు. కార్యక్రమంలో లేళ్ళ వెంకటరెడ్డి, దుద్దుకూరి మధుసూదనరావు, రామిశెట్టి రాంబాబు, లచ్చు నాయక్, చౌడం నరసింహారావు, ధారావత్ రాంబాబు, కొల్లిపాక వెంకటేశ్వర్లు, రామకృష్ణ తోపాటు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మట్టా రాగమయిని సన్మానించిన అడపా అనిల్ చౌదరి..



**తల్లాడ,,ఆగస్టు, 11, ( మహా ):** సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ను కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన విభాగం నాయకులు, యువ నేత అడపా అనిల్ చౌదరి సన్మానించారు. సోమవారం సత్తుపల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆమె జన్మదినం సందర్భంగా ఆమెకు అనిల్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నూతనకల్లు గ్రామ నాయకులతో కలిసి ఆయన శాలువాలు, పూలమాలలతో సన్మానించి సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ ఎమ్మెల్యేగా గెలిచిన ఆనతికాలమైన సత్తుపల్లి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని తెలిపారు. తొలుత తల్లాడలోని ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా తల సేమియా బాధితులకు ఏర్పాటుచేసిన రక్తదాన కార్యక్రమంలో అడపా అనిల్ రక్తదానం చేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కళ్యాణపు వెంకటయ్య, వీరబాబు, వరికొల్లు వంశీ తదితరులు పాల్గొన్నారు.

## బనకచర్ల ప్రాజెక్టుపై కాంగ్రెస్-బీఆర్ఎస్



**మధిర, మహా:** తెలంగాణలో అభివృద్ధి దిశగా కీలకంగా నిలిచే బనకచర్ల ప్రాజెక్టును రాజకీయ ప్రయోజనాల కోసం కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు అడ్డుకోవడం ప్రజాహితం విరుద్ధమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం తీవ్రంగా విమర్శించారు. ప్రాజెక్టు వల్ల రాయలసీమ కరువు ప్రాంతాలకు సాగునీరు అందుతుందని, తెలంగాణకు ఎటువంటి నష్టం కలగదని స్పష్టం చేశారు. సోమవారం మధిర పట్టణ 17వ వార్డులో మాజీ ముఖ్యమంత్రి, టిడిపి వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారక రామారావు విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించిన వాసిరెడ్డి రామనాథం, 12, 13వ వార్డుల్లో పార్టీ జెండాలను రాష్ట్ర నాయకులు చేకూరి శేఖర్ బాబుతో కలిసి ఆవిష్కరించారు. పట్టణ అధ్యక్షుడు మల్లాది హనుమంతరావు అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ, ఎన్టీఆర్ జీవితం సర్వస్వం పేదల సంక్షేమానికే అంకితమైందని, ‘‘ప్రజలే దేవుళ్లు – ప్రజాస్వామ్యమే దేవాలయం’’ అనే ఆయన సిద్ధాంతం శాశ్వతం అని కొనియాడారు. ప్రజా సంక్షేమం కోసం సముద్రంలో కలిసిపోతున్న నీటిని వినియోగించాలనే దూరదృష్టితో బనకచర్ల ప్రాజెక్టును రూపుదిద్దినప్పటికీ, రాజకీయ కుతంత్రాలతో దీన్ని అడ్డుకోవడం విచారకరమని అన్నారు. గడచిన ఎన్నికల్లో టిడిపి సహకారంతో గెలిచి పదవులు సాధించిన కొందరు ప్రజా ప్రతినిధులు ఇచ్చిన హామీలను విస్మరించడం దురదృష్టకరమని, ఈ తీరును ప్రజలు గమనిస్తున్నారని హెచ్చరించారు.

## గోపిశెట్టి వెంకటేశ్వర్లను పరామర్శించిన తుంబూరు దయాకర్ రెడ్డి..



**తల్లాడ, ఆగస్టు, 11 ( మహా):** ఇటీవల గుండె బైపాస్ సర్జరీ చేయించుకున్నా కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం కుటుంబ సభ్యులను పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు గొడుగులూరి లక్ష్మారెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ ఈ సూబ్ , ముస్లిం మైనార్టీ సెల్ నాయకులు షేక్. యాకూబ్ పాషా ఉన్నారు.

## సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల నివారణ

**కొత్తగూడెం, మహా:** ఒక సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానమని, దాని దృష్టిలో ఉంచుకుని కాలనీల్లో గ్రూపులుగా ఏర్పడి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే దొంగతనాలు జరిగే అవకాశం ఉండదని కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ అన్నారు. సోమవారం కొత్తగూడెం టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 4వ తేదీన రుద్రంపూర్ నాలా ఏరియాకు చెందిన సింగరేణి ఉద్యోగిని వాకపల్లి వెంకటరమణ ఇంట్లో జరిగిన చోరీని పోలీసులు చేధించినట్లు తెలిపారు. సోమవారం టూ టౌన్ పరిధిలోని 4 ఇంక్లైన్ ప్రభుత్వ ఐటీఐ వద్ద టు టౌన్ పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా లక్ష్మీదేవిపల్లి మండలం కారుకొండ రామవరం చెందిన నారసాని రమేశ్, కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని మేదర బస్తి గొల్లగూడెం చెందిన ఒర్సు కుమార్, ఇరువురు మోటార్ సైకిల్‌పై అనుమానాస్పదంగా వస్తున్నారు.